# కార్మికులకు అండగా ప్రభుత్వం..

**ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు**

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 15 : కార్మికులకు సంక్షేమ పథకాలను అందిస్తూ కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలిచిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో భవన నిర్మాణ వాటర్‌ప్రూఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరన్న, ప్రధాన కార్యదర్శి అప్పలరాజుతో పాటు వందమంది కార్మికులు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధిని సాధించిందని.. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. పారిశ్రామిక వాడల్లో నిరంతర కరెంటు సరఫరాతో కార్మికులందరికీ మేలు జరిగిందన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకుందన్నారు. కార్మికులకు అండగా నిలిచే సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తదితరులున్నారు.

**బీఆర్ఎస్‌తోనే సమర్థవంతమైన పాలన**

బాలానగర్, నవంబర్ 15 : బీఆర్ఎస్‌తోనే తెలంగాణలో సమర్థవంతమైన పాలన అందించబడుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం బాలానగర్ కౌండిన్యనగర్‌లో డివిజన్ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయనతో పాటు కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలానగర్ గౌడ సంఘం సభ్యులు తమ సంపూర్ణ మద్దతు ఎమ్మెల్యే కృష్ణారావుకు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సుదీర్ఘ పోరాటం అనంతరం రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన భవన నిర్మాణ వాటర్‌ప్రూఫ్ అసోసియేషన్ నేతలు వీరన్న, అప్పలరాజు, కార్మికులు



గౌడ సంఘం సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

## నేడు కూకట్‌పల్లిలో మంత్రి కేటీఆర్ రోడ్డు షో

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 15 : బీఆర్ఎస్ పార్టీ ఎన్నిక ప్రచారంలో భాగంగా నేడు కూకట్‌పల్లిలో మంత్రి కేటీఆర్ రోడ్డు షో నిర్వహించనున్నట్లు కో ఆర్డినేటర్ సతీశ్ అరోరా ఓ ప్రకటనలో తెలిపారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపే లక్ష్యంగా మంత్రి కేటీఆర్ రోడ్డు షోను చేపట్టినట్లు తెలిపారు. నేడు (గురువారం) సాయంత్రం 4 గంటలకు అల్లాపూర్ డివిజన్‌లోని పర్వత్‌నగర్ వద్ద మంత్రి కేటీఆర్ రోడ్డు షో ప్రారంభమవుతుందని.. వివేకానందనగర్ విగ్రహం నుంచి ఖూబా మసీదు చౌరస్తా జేజేరోడ్డు వద్ద మీటింగ్ ఉంటుందని తెలిపారు. 5 గంటలకు మూసాపేట చిత్తారమ్మ దేవాలయం వద్ద మీటింగ్, 5.30 గంటలకు కేపీహెచ్‌బీ కాలనీ 4వ రోడ్డు టెంపుల్ బస్టాప్ వద్ద మీటింగ్, 6.30 గంటలకు బాలానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద శోభనా చౌరస్తాలో మీటింగ్ ఉంటుందని తెలిపారు. కూకట్‌పల్లిలో జరిగే ఈ రోడ్డు షోలో బీఆర్ఎస్ పార్టీ నేతలు కార్యకర్తలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మాధవరానికి మద్దతుగా ప్రచారం..



ఎస్ఎస్ కాలనీలో ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ నేతలు



బాలానగర్ అంబికాకాలనీలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం



సమతానగర్‌కాలనీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహయాదవ్


